# లయన్ పజ్జూరి మణిపాల్ రెడ్డి సేవలు చిరస్మరనీయం...

## కాప్రా ప్రెస్ క్లబ్ కు వాటర్ ఫిల్టర్ బహూకరణ...

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా ప్రెస్ క్లబ్ కు దివంగత లయన్ పజ్జూరి మణిపాల్ రెడ్డి 58 జయంతిని పురస్కరించుకుని ఆయన సతీమణి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే ఉప్పిడి మోహన్ రెడ్డి గురువారం ప్రెస్ క్లబ్ కు రూ. 12వేల విలువైన వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపాల్ రెడ్డి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు చిరస్మరనీయమని కొనియాడారు. గతంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం మణిపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని, అంతేగాక ఆయన స్మారకార్థం అదనపు గది నిర్మాణం చేపట్టమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే , ఐజేయూ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కే సి మోహన్,కే. సహాదేవ చారి, ఏ.భాస్కర్ రెడ్డి,గడ్డమీది బాలరాజు గౌడ్,లక్కిడి బాల్ రెడ్డి,చుక్క రమేష్,సింగం రాజు,లయన్ వంజరి ప్రవీణ్ కరిపే,మల్కా రమాదేవి, రూపాసుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రవికుమార్ యాదవ్,పెంచాలా సురేందర్ రావు,కుందనపల్లి నరసింహ,ప్రొద్దుటూరి గోవర్ధన్,నాగేశ్వర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,ఉమేష్ చారి,రాజేష్,తదితులు పాల్గొన్నారు.




# మల్కాజిగిరి మండల మీసేవ నిర్వాహకులు నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి..**

మల్కాజిగిరి మండల పరిధిలో కొనసాగుతున్న మీసేవా కేంద్రాల నిర్వాహకుల రాష్ట్ర మీసేవ కమిటీ ఆదేశాల ప్రకారంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉన్న తొమ్మిది మండలాలలో గురువారం మల్కాజిగిరి మండలం సమావేశం నిర్వహించి నూతన కమిటినీ ఎన్నుకున్నారు .నూతన కమిటీ అధ్యక్షులుగా రాజీ రెడ్డి, ప్రదనకార్యదర్శిగా చెకొండ నరేశ్ బాబు, సహాయకార్యదర్శిగా కె జయశ్రీ,, కోశాధికారిగా మధుసూదన్, ఆర్గనైసింగ్ సెక్రటరీగా మల్లికార్జున్, ఈసీ సభ్యులుగా జి నవీన్, వి.అనిల్, వి.ప్రదీప్ రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు, ప్రదనకార్యదర్శి మాట్లాడుతూ తమపై నమ్మకంపెట్టి ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని, అదేవిధంగా మీసేవ నిర్వాహకులకు ఏదైనా ప్రమాదం జరిగిన మరణించిన వారి కుటుంబాలకు మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడిగా ఆరు లక్షల రూపాలు ఇస్తుందని తెలిపారు .ప్రతి మల్కాజిగిరి మండల మీసేవ నిర్వాహకుల సార్థక, బాధల్ని తీర్చేవిదంగా చూస్తామని సర్టిఫికెట్ల సమస్యలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగున్యాయం న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కన్య కుమారి, మాధవి, చంద్రకాంత్, ప్రమోద్, జామున, సాయిబాబా తదితరులు.




# అయ్యప్ప పూజలకు హాజరు..

# ఎమ్మెల్యే మర్రి

**తెలంగాణ ,వీణ, ,మల్కాజిగిరి..**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగర్ లో శ్రీరాములు యాదవ్ కన్య స్వామి, మల్లికార్జున యాదవ్ కన్య స్వామీల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా గురువారం ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు హాజరై యారు ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస రావు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు







## కండ్ల మందే చేపడుతున్న అక్రమనిర్మాణాలకు

# చర్యలేవి ?

**( తెలంగాణవీణ-మల్కాజిగిరి )**

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో యథేచ్చగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరొపిస్తున్నారు. సెల్లార్ నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు విచ్చలు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వహిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈస్టుఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలోనే వెలుస్తున్న సెల్లార్ నిర్మాణ పనులను అధికారులు నిలిపివేసినా సదరు నిర్మాణదారులు యథేచ్చగా సెల్లార్ పనులను కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ చేపడుతున్న సెల్లార్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్మాణ పనులు చేపడుతున్న అధికారులు మాత్రం పాటించుకోవడంలేదు.మొదట్లో నిర్మాణపనులను అధికారులు నిలిపివేసినా నేడు దర్జాగానే అధికారులతో కుమ్మక్కై పనులు చేపడుతున్నారని స్థానికులు బహిరంగానే చర్చించుకుంటున్నారు. సామాన్యుడు చేపట్టే చిన్నాపాటి నిర్మాణాలను అడ్డుకునే అధికారులు ఇక్కడి నిర్మాణానికి ఏలాంటి నిబంధనలు పట్టవానని ప్రశ్నిస్తున్నారు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. మల్కాజిగిరి, మౌలాలీ, ఈస్టుఆనంద్ బాగ్, వినాయక్ నగర్, నేరేడ్మెట్, గౌతంనగర్ డివిజన్ లపరిధిలోని పలు కాలనీల్లో అక్రమ సెల్లార్లు, బహుళ అంతస్తులు భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇక్కడి ప్రతి అక్రమ నిర్మాణం వెనుక మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. యాప్రాల్ బాపూజీనగర్ సాయిబాబ ఆలయం వెనుక లో బహుళ అంతస్తుల భవనం, జూపల్లి హెూంమ్స్ సమీపంలో వెలుస్తున్న నిర్మాణాలకు అధికారులు నోటీసులు జారీ చేసినా , యథేచ్చగా నిర్మాణపనులు కొనసాగుతునే ఉన్నాయి. మౌలాలీ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, గోకుల్ నగర్ ప్రాంతాల్లో తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి



పొంతన లేకుండానే నిర్మాణాలు పూర్తి చేస్తున్నా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సెట్ బ్యాకులు లేకుండా ఆదనపు అంతస్తుల నిర్మాణాలు, పెంట్ హౌస్ ల కట్టడాలు యథేచ్చగానే కొనసాగుతున్నాయి. అధికారులు మాత్రం నోటీసులిచ్చామని చేతులు

# నోటీసులు సరే చర్యలేవి ?

# చోద్యం చూస్తున్న అధికారులు...

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమనిర్మాణాలకు అధికారులు నోటీసులు జారీ చేసినా సదరు నిర్మాణాలు మాత్రం తమకేమి పట్టనట్లుగా దర్జాగానే నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో మున్సిపల్ సిబ్బంది చేతులు కలిపి ఉచిత సలహాలిచ్చి ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలంటూ పనులను ఆపడం.. తిరిగి ఆదే అక్రమ నిర్మాణాన్ని సక్రమంగా వదలి వేయటం మున్సిపల్ సిబ్బందికి షరామామూలులే. ఇదంతా మున్సిపల్ సిబ్బంది కనుసన్నల్లోనే జరుగుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## నోటీసులు సరే చర్యలేవి ?

### నోటీసులు జారీ చేసినా ఆగని నిర్మాణపనులు ....

### చోద్యం చూస్తున్న అధికారులు...




